# నిశిత పరిశీలనా, దగాకోరు పరిశీలనా?

# 'జన సాహితి'తో మా విభేదాలు

# తీగ లాగారు, డొంకంతా కదిలింది!

[3 విమర్శనా పుస్తకాల సంపుటం]



## రంగనాయకమ్మ

# నిశిత పరిశీలనా, దగాకోరు పరిశీలనా?
# ‘జన సాహితి’ తో  మా విభేదాలు!
# తీగ లాగారు, డొంకంతా కదిలింది!
[ **3** విమర్శనా పుస్తకాల సంపుటం ]

## రంగనాయకమ్మ

స్వీట్ హోమ్ పబ్లికేషన్స్
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

**నిశిత పరిశీలనా, దగాకోరు పరిశీలనా?**
**'జన సాహితి' తో మా విభేదాలు!**
**తీగ లాగారు, డొంకంతా కదిలింది!**
( **3** విమర్శనా పుస్తకాల సంపుటం )

రచనా కాలాలు :
'ముందు మాట' లో చూడండి.

ఈ సంపుటానికి,
**1** వ ముద్రణ : 2007 నవంబర్
**2** వ ముద్రణ : 2010 ఆగస్టు

కంపోజింగ్ & పేజ్ మేకప్ :
మొదటి పుస్తకానికి,
**ఎన్. రఘురామయ్య**
**2** వ, **3** వ పుస్తకాలకు,
**ఎమ్. శారద**

ముందు అట్ట మీద బొమ్మ: **చంద్ర**
వెనక అట్ట మీద బొమ్మ : **ప్రభంజన్**

ముద్రణ :
చరితా ఇంప్రెషన్స్,
1-19-1126/బి,
ఆజామాబాదు ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 520 020.

బైండింగ్ :
వై.వి. రెడ్డి బైండింగ్ వర్క్స్
మూసారాం బాగ్
హైదరాబాదు - 36

పేజీలు : 400
[ రాయల్ సైజులో,
హార్డ్ బౌండ్ తో ]
ధర : 90 రూ.లు

రంగనాయకమ్మ అడ్రసు :
76, లేక్ సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

ప్రతులకు :
అరుణా పబ్లిషింగ్ హౌస్,
ఏలూరు రోడ్డు,
విజయవాడ - 520 002.
(ఫోన్ : 0866-2431181)

# విషయ సూచిక


ముందు మాట పేజీ
[ 3 పుస్తకాలకూ సంబంధించినది ] ..... 9

**1** వ పుస్తకం
**నిశిత పరిశీలనా,
దగాకోరు పరిశీలనా?** ..... **11**

కొత్త ముందు మాట ....... **11**
[ 2007 అక్టోబరులో రాసినది ]

**1.** సాహిత్య విమర్శలో
మార్క్సిస్టు దృక్పథం ఎలా వుంటుంది?... **14**
**2.** ముందు ఒకటి రెండు విషయాలు.......... **15**
**3.** చలం సాహిత్యం
స్త్రీలకు ద్రోహం చేసిందా?...................... **20**
**4.** చలం, జాతీయోద్యమాన్ని తిట్టిపోశాడా?.. **45**
**5.** చలం, తెలుగు జాతిని ద్వేషించాడా? ...... **51**
**6.** దగా! దగా! ఎటు చూస్తే అటు దగా!...... **56**
**7.** పరిశీలకుడి భాషా జ్ఞానం!...................... **65**
**8.** పరిశీలకుడి పైత్య సంస్కృతి! ................. **75**
**9.** చలం లారెన్సా, లారెన్స్ చలమా? .......... **76**
**10.** మరో పిచ్చి గంతు!................................ **83**

**11.** కొన్ని వాగుళ్ళూ, పేలుళ్ళూ! ..................... **86**

**12.** గురు శిష్యుల వైరుధ్యాలు ...................... **92**

**13.** మార్క్సిస్టు దృక్పథంతో
చలాన్ని పరిశీలించడం ఎలా? ................ **100**

**అనుబంధం :**

మా పుస్తకం తర్వాత ఏం జరిగింది?.. **105**

★ సాహిత్య విమర్శలో 2 ఎత్తుగడలు ............ **106**

★ హరికథలూ, గీతా బోధనలూ మాని
మంచి చెడ్డలు మాట్లాడండి! ..................... **111**

★ ప్రాధాన్యాలకు ఏది ప్రమాణం?
( జి. దక్షిణామూర్తి గారి వ్యాసం ) ......................... **117**

★ సాహిత్య విమర్శలో మూడో ఎత్తుగడ! ........ **122**

## 2 వ పుస్తకం

## 'జన సాహితి'తో మా విభేదాలు! 126

కొత్త ముందు మాట
[ 2007 అక్టోబరులో రాసినది ] .... **126**

వెనకటి ముందు మాట
[ 1980 మే లో రాసినది ] .... **131**

**1.** జన సాహితి ప్రారంభానికి ముందు ......... **134**

**2.** ప్రారంభానికే వున్న విభేదాలు .................. **135**

(1) 'నవోదయ' లో విభేదాలు – 136

(2) జ్వాలాముఖీ, నిఖిలేశ్వర్‌లకు
మా పట్ల విముఖత – 144
(3) మా పట్ల జన సాహితి సభ్యుల విముఖత – 146
(4) నా పట్ల విప్లవ కమ్యూనిస్టుల వ్యతిరేకత – 148
(5) మా వ్యక్తిగత జీవిత విధానం మీద
వాళ్ళ విముఖత – 148

**3.** హైదరాబాద్ శాఖ పరిస్థితి ........................ **149**
(1) హైదరాబాద్ శాఖ కన్వీనర్ ఎన్నిక – 150
(2) 'మేం పాడతాం' మేమే పాడతాం! – 151
(3) కుటుంబరావు పాత్ర – 152
(4) కొత్త కన్వీనర్ 'ఎన్నిక' – 155

**4.** నా పట్ల సభ్యుల వ్యతిరేకత .................... **156**
(1) నరసమ్మ సంఘటన – 157
(2) జతీన్ సభ వివరాలు – 159

**5.** ప్రధాన కార్యదర్శి పనులు ....................... **162**
(1) చలంపై తీర్మానం గురించి – 162
(2) ప్రధాన కార్యదర్శి తప్పుల కొనసాగింపు – 166
(3) చలం పట్ల సభ్యుల వ్యతిరేకత – 169

**6.** ప్రధానమైన విషయాలు (ఫండమెంటల్ విషయాలు)
ప్రధానం కాని విషయాలు (సెకండరీ విషయాలు) **171**

**7.** అధ్యయన తరగతుల్లో............................ **174**
(1) జ్వాలాముఖి వ్యాసం మీద నా విమర్శ – 175
(2) అధ్యయన తరగతుల్లో,
రంగనాయకమ్మ ఘోర నేరం – 176
(3) అధ్యయన తరగతుల్లో,
మా 'ముఠా' కార్యకలాపాలు – 177

**8.** రాజీనామాల ఆలోచన ప్రారంభం ........... **179**

**9.** రాజీనామాల ఉపసంహరణ.................... **184**

**10.** విచారణ కమిటీ ఆడిన నాటకం ............. **187**

(1) హైదరాబాద్ శాఖ సభ్యులతో, కమిటీ – 188

**11.** గతంలో చలం పట్ల భూమన్.................. **193**

**12.** గతంలో మా పట్ల భూమన్ ..................... **194**

**13.** కమిటీ రిపోర్టు ....................................... **195**

(1) సింగమనేని నారాయణ రాజీనామా – 199

**14.** పత్రికల్లో మా రాజీనామా ప్రకటనలూ,
వాళ్ళ 'బహిష్కరణ' ప్రకటనలూ ............. **200**

(1) మా మొదటి ప్రకటన – 200

(2) ప్రధాన కార్యదర్శి ప్రకటన – 201

(3) నిఖిలేశ్వర్ ప్రకటన – 202

(4) మా రెండో ప్రకటన – 207

**15.** వాళ్ళ దుష్ప్రచారం .................................. **207**

(1) ఆహ్వాన సంఘాధ్యక్షుడి నాలికపై జన సాహితి – 207

(2) అబద్ధాలతో విజయలక్ష్మి కృషి –208

(3) వారి పోరాటం, మా తప్పుడు ధోరణితో! –209

**16.** ఏకగ్రీవ రద్దులూ, ఏకగ్రీవ తొలగింపులూ,
ఏకగ్రీవ బహిష్కరణలూ! ......................... **209**

(1) సమాఖ్య నుంచి
రంగనాయకమ్మ బహిష్కరణ –209

(2) సమాఖ్య నుంచి
ఇంకా కొందరు సభ్యుల తొలగింపు – 210

**17.** జ్వాలాముఖీ, నిఖిలేశ్వర్ల, "విప్లవ" దృక్పథం! **214**

**18.** ప్రణాళిక పట్ల మా విశ్వాసమూ, మా ఆచరణా **218**

**19.** కొన్ని ఇతర సంస్థల అభిప్రాయాలు......... **221**
(1) విరసం సంస్థ అభిప్రాయాలు– 221
(2) డి.ఎస్.ఒ. సంస్థ అభిప్రాయాలు – 224
(3) ఒ.పి.డి.ఆర్. సంస్థ అభిప్రాయాలు – 225
(4) జన శక్తి పత్రిక అభిప్రాయాలు – 226
**20.** మేము చేసిన తప్పులు ............................ **233**
**21.** మా ప్రశ్నలు ............................................ **238**

**అనుబంధం:**

మా పుస్తకం తర్వాత ఏం జరిగింది?.. **243**
★ జన సాహితి తీర్మానం – 243
★ ఒ.పి.డి.ఆర్. విమర్శ – 244
★ 'ప్రజాసాహితి' పత్రిక కోసం,
మళ్ళీ మా సహాయం – 245

# **3** వ పుస్తకం

# తీగ లాగారు, డొంకంతా కదిలింది! 246

ముందు మాట
[ 2007 సెప్టెంబరు లో రాసినది ] .... **246**
**1.** నాతో రామారావు "ఇంటర్వ్యూ?".......... **249**
**2.** వెనకటి విషయాలు ................................ **254**
**3.** పాప చెప్పిన సంగతులు.......................... **284**
**4.** ఓల్గా విషయాలు .................................... **292**

**5.** రోజారాణీ రాసిన మొదటి బహిరంగ-
లేఖకి దారితీసిన పరిస్థితులు ...... **301**

**6.** 2వ బహిరంగ లేఖకి దారితీసిన పరిస్థితులు . **318**

**7.** కుటుంబరావు ఇచ్చిన 'లాయరు నోటీసు'కి
రోజారాణీ జవాబు ..... **326**

**8.** రమణ కథ ........................................... **328**

**9.** రోజారాణీనీ, కుటుంబరావునీ,
రంగనాయకమ్మే విడదీసిందా?................ **338**

**10.** రామారావు ఇంటర్వ్యూ ఓల్గాతో ............. **341**

**11.** సమాజంలో ఏదైనా నీతి వుంటుందా,
నీతే వుండదా? ......... **351**

**12.** రామారావు ఇంటర్వ్యూ కుటుంబరావుతో .. **354**

**13.** సతీ కోటమ్మ!.......................................... **355**

**14.** రామారావు ఇంటర్వ్యూ ఐలయ్యతో ........ **356**

**15.** 'స్త్రీ శక్తి సంఘటన్' గురించి.................. **360**

**16.** రంగనాయకమ్మ విషయాలు.................... **366**

**17.** రంగనాయకమ్మ అసూయ...................... **378**

**18.** ఇంకా కొన్ని విషయాలు .......................... **385**

**19.** కొన్ని ప్రశ్నలు .......................................... **398**

**అనుబంధం:**

ఈ " తీగ లాగారు...." పుస్తకానికి,
ముందూ, తర్వాతా సంఘటనలు **399**

★

# నిశిత పరిశీలనా, దగాకోరు పరిశీలనా?
# 'జన సాహితి' తో మా విభేదాలు!
# తీగ లాగారు, డొంకంతా కదిలింది!

## **3** పుస్తకాలకూ సంబంధించిన
## కొత్త ముందు మాట

[ ఇది, ఈ సంపుటానికి మొదటి ముద్రణ సమయంలో, 2007 అక్టోబరులో రాసినది. ఇందులో వున్న **3** పుస్తకాలకూ, దేని ముందు మాట దానికి వేరు వేరుగా కూడా వున్నాయి. ]

ఈ **3** పుస్తకాలూ గతంలో వచ్చినవే. కొత్తవి కావు.

మొదటి పుస్తకానికి, మొదటి ముద్రణ: 1977 మార్చి
రెండవ పుస్తకానికి, మొదటి ముద్రణ : 1980 మే
మూడవ పుస్తకానికి, మొదటి ముద్రణ: 1987 ఆగస్టు

ఈ **3** పుస్తకాలూ గతంలో ఒక్కొక్క ముద్రణే వచ్చాయి. నేను వేరే పుస్తకాల పనుల్లో వుండడం వల్ల, ఇవి, అప్పటి నించీ పునర్ముద్రణలు లేకుండానే వున్నాయి – ఈ పుస్తకాల కోసం పాఠకులు అడుగుతూనే వున్నప్పటికీ.

ఇప్పుడు ఇది ఈ **3** పుస్తకాలకూ – **2** వ ముద్రణ.

ఈ **3** పుస్తకాలూ గతంలో విడి విడి పుస్తకాలుగానే వున్నాయి. ఇప్పుడు ఒకే సంపుటంగా కలుస్తున్నాయి. ఇక మీదట ఈ సంపుటం ఇలాగే వస్తూ వుంటుంది.

ఈ 3 పుస్తకాలూ చర్చలకూ విమర్శలకూ సంబంధించినవే. వేరు వేరు సందర్భాలకు సంబంధించినవి.

మొదట క్లుప్తంగా వీటి వివరాలు :

## 1. నిశిత పరిశీలనా, దగాకోరు పరిశీలనా?

చలం సాహిత్యం మీద, నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు అనే ఆయన రాసిన " నిశిత పరిశీలన...." పుస్తకం మీద స్పందనగానే ఈ పుస్తకం రాయవలసి వచ్చింది. చలం సాహిత్యంలో, ఒక్క మంచి అంశం అయినా లేదనీ, ఆ సాహిత్యం పూర్తిగా

తిరస్కరించ దగ్గదనీ, నిమ్మగడ్డ పరిశీలన తేల్చింది. ఆ నిశిత పరిశీలన, ఎంత నిశితంగా, ఎంత వివేకంగా సాగిందో వివరిస్తూ చేసిన విమర్శ ఇది.

## 2. 'జన సాహితి' తో మా విభేదాలు

భూస్వామ్య విధానాన్నీ, సామ్రాజ్య వాదాన్నీ వ్యతిరేకించే లక్ష్యం గల ప్రణాళికతో 1978లో ఏర్పడిన 'జన సాహితి' సంఘంలో, నేను ప్రారంభం లోనే చేరడమూ, సంవత్సరన్నర కాలం లోనే బైటికి రావడమూ, రెండూ జరిగాయి. నా లాగే మరి కొందరు సభ్యులు కూడా ఆ సంఘం నించి బైటికి వచ్చారు. అప్పటి నించీ మా మీద ఆ సంఘం ద్వారా దుష్ప్రచారం సాగుతోంటే, ఆ సందర్భంలో ఈ పుస్తకం రాయవలసి వచ్చింది. ప్రజా సంఘాలు, ఎంత ప్రజాస్వామ్యయుతంగా పనిచేస్తాయో చూడడానికి ఇది ఒక ఉదాహరణ.

## 3. తీగ లాగారు, డొంకంతా కదిలింది!

ఇద్దరు భార్యాభర్తల విరోధాలలో, నేను ఆ భార్య పట్ల సానుభూతితో ఆమెకు సహాయం చేయడం వల్ల, భర్త వేపు నించి నా మీద ఒక నీచమైన కరపత్రం వచ్చింది. 1987 లో. ఆ కరపత్రానికి జవాబుగానే ఈ పుస్తకం రాయ వలసి వచ్చింది. ఆ కరపత్రం రాకపోతే, అందులో నా గురించి నీచమైన విషయాలు లేకపోతే, ఈ పుస్తకంతో అవసరం వుండేది కాదు.

ఈ రకంగా, వేరు వేరు సందర్భాల్లో ఈ పుస్తకాలు వచ్చాయి. ఇవి, కథలో నవలలో కావు. నిజ చరిత్రల్లో సంఘటనలు. నిజ వ్యక్తుల ప్రవర్తనలు.

ఈ పుస్తకాల్లో ఆశ్చర్యకరమైన విషయం ఒకటి వుంది. ఒక చోట ఉత్తమ ప్రవర్తనతో కనపడిన మనుషులు, వేరొక చోట దానికి వ్యతిరేక ప్రవర్తనతో కనపడ తారు. ఒక చోట సంస్కారవంతంగా, తర్కయుతంగా మాట్లాడిన మనుషులు, వేరొక చోట ఊహాతీతమైనంత కుసంస్కారాల్ని ప్రదర్శిస్తారు. ఈ రెండు రకాల ప్రవర్తనల్లో ఏదీ నేను కల్పించింది కాదు. జరిగిన సమాచారాన్నే జరిగినట్టు ఇచ్చాను. జరిగినదాన్ని జరిగినట్టు. ప్రతీ చోటా ఆధారాలతో. దేనికీ నా బాధ్యత లేదు. ఎక్కడా నా స్వంత కల్పన లేదు.

ఈ 3 పుస్తకాలూ, 3 రకాల చర్చల్నీ విమర్శల్నీ అత్యవసరం చేశాయి.

ఈ 3 పుస్తకాల్లోనూ, ఈ 2వ ముద్రణలో కొన్ని కొత్త ఫుట్ నోట్లు చేరాయి. ఇప్పుడు, మొదటి పుస్తకంలో వున్న ఫుట్ నోట్లు 20 ; 2 వ పుస్తకంలో 10 ; 3 వ పుస్తకంలో 9. — ఈ పుస్తకాల మొదటి ముద్రణలు వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు కూడా కొన్ని, ప్రతీ పుస్తకానికీ చివరలో వున్నాయి.

**11-9-2007**

★

# 1వ పుస్తకం

# నిశిత పరిశీలనా, దగాకోరు పరిశీలనా?

[ చలం సాహిత్యం మీద జరిగిన ఒక పరిశీలనకు
జవాబుగా రాసిన విమర్శ ఇది. ]

## కొత్త ముందుమాట

( 2007 అక్టోబరులో రాసినది)

రచయితలు ప్రధానంగా **3** రకాలుగా వుంటారు. రచయితలే కాదు, ఒకే రచయిత చేసిన రచనలు కూడా **3** రకాలుగా వుండవచ్చు.

**( 1 )** కథా వస్తువు ఎలాంటిదైనా, ఆ రచనలో తప్పు పట్టడానికేమీ వుండదు. సంఘంలో వున్న వాస్తవాన్ని కేవలం ఒక చిత్రంలా చూపించడం వుంటుంది. లేదా, ఒక సమస్య వల్ల కొందరికి కలిగే కష్టాల్ని చూసి స్పందించి, ఆ సమస్యకు కారణమూ పరిష్కారమూ తెలియకపోయినా, ఆ సమస్య పట్ల వ్యతిరేకతా, ఆ కష్టాల్ని అనుభవించే వారి పట్ల సానుభూతీ వుంటాయి. ఇలాంటి రచనల్లో తప్పు పట్ట దగ్గదేమీ వుండదు.

**( 2 )** సంఘాన్ని ఉన్నదాన్ని వున్నట్టు సమర్థిస్తూ చిత్రించడం. సంఘంలో అనేక అక్రమాలూ, ఆ అక్రమాల వల్ల కష్ట నష్టాలకు గురి అయ్యే జీవితాలూ వున్నా, రచయిత వాటిని గ్రహించడు. లక్ష్యపెట్టడు. ' వెనకటి కాలం నించీ అది అలా వస్తూ వుంది కాబట్టి, అదే ఉత్తమం. అదే సత్సంప్రదాయం' అనే దృష్టి ఇది. ఈ సాంప్రదాయాల వల్ల కష్ట నష్టాలనుభవిస్తూ వున్న జనం, ఇటువంటి రచనల నించి తీసుకోవడాని కేమీ వుండదు. వారికి ఈ రచనలు ఏమీ మేలు చెయ్యవు. ఆ జనం, వీటిని పూర్తిగా తిరస్కరించవలసి వుంటుంది.

**( 3 )** ఈ రచనలు, సంఘంలో వున్న తప్పుల పట్లా, లోపాల పట్లా, తీవ్రంగా స్పందిస్తాయి. సంఘం అలా ఎందుకు వుందో కారణాలూ పరిష్కారాలూ ఈ రచనలకు కూడా తెలియవు. కానీ, సంఘం లోపభూయిష్ఠంగా వుందనే సంగతి మాత్రం ఇవి గ్రహిస్తాయి. సంఘంలో ఎన్నెన్నో మార్పులు చెయ్యాలని తహ తహ లాడతాయి. ఎన్నెన్నో ఉన్నత భావాలతో ఇవి పుట్టుకొస్తాయి. కానీ సమస్యలకు సరైన కారణాల్ని గ్రహించలేని ఈ రచనలు, ఒక వేపు ఉన్నత భావాలూ ఉత్తమ మార్గాలూ చూపిస్తూనే, అక్కడక్కడా సంఘంలో వున్న తప్పుడు మార్గాలతోనే ఐక్యం ఐపోతాయి. కల్తీ బియ్యంలో అక్కడక్కడా వుండే రాళ్ళని తీసిపారెయ్యవలసి వచ్చినట్టే, ఇలాంటి రచనల్లో నించి మంచినీ చెడ్డనీ వేరు చేసుకోవలసి వస్తుంది. రాళ్ళు వున్నాయని బియ్యాన్ని వదిలెయ్యలేము. అలా అని బియ్యంతో పాటు రాళ్ళనీ వండుకోలేము. ఈ పరిస్థితే, ఈ రచనల్లో వుంటుంది.

ఈ రకంగా, ఈ **3** రకాల రచనల్లో, కొన్నిటిలో తీసుకోదగ్గదేమీ వుండదు. కొన్నిటిలో వది లెయ్య దగ్గదేమీ వుండదు. కొన్నిటిలో, ఇదీ అదీ రెండూ వుంటాయి. చలం రచనలు మూడో రకం లోకి వస్తాయి. ఈ సాహిత్యంలో తీసుకోదగ్గదీ వుంది, వది లెయ్య దగ్గదీ వుంది.

ఏ సాహిత్యాన్నయినా, ఏ రచయితనైనా, ఈ రకంగా అర్థం చేసు కోకపోతే, అమూల్యమైన అంశాల్ని పోగొట్టుకునే తప్పు గానీ, లేదా అర్థ రహితమైన అంశాల్ని కూడా తలదాల్చే తప్పు గానీ, ఏదో ఒక తప్పు పాలబడతాము. చెడ్డని చూసి బెదిరి, మంచిని కూడా పోగొట్టుకోకూడదు. మంచిని చూసి మురిసి, చెడ్డని కూడా అక్కున చేర్చుకోకూడదు.

ఎంతో మంచిని చెప్పగలిగిన ఒక రచయిత, చెడ్డని కూడా ఎలా చెప్పగలిగాడనేది, తప్ప కుండా ఎదురయ్యే ప్రశ్న.

ఏ నాటి నించో ఈ నాటి వరకూ కూడా అమలులో వున్న ఈ సమాజం, మంచి చెడ్డలతో నిండిన వైరుధ్యాల పుట్ట! ఈ సమాజంలో అభివృద్ధికర భావాలూ వున్నాయి, అభివృద్ధి నిరోధక భావాలూ వున్నాయి. ఈ సమాజంలో పుట్టి పెరిగే మనుషులు, రెండు రకాల భావాల్నీ సంత రించుకుంటూ పెరుగుతారు. కానీ, అందులో కూడా అనేక భేదాలు, కొందరు పూర్తిగా ఇటూ, కొందరు పూర్తిగా అటూ. కొందరు ఇటూ అటూ కూడా. కొందరిలో, ఇటు తక్కువా, అటు ఎక్కువా. కొందరిలో, ఇటు ఎక్కువా, అటు తక్కువా. ఈ భేదాలు అనంతం. ఇవన్నీ, వ్యక్తుల ప్రత్యేక పరిస్థితుల మీద ఆధారపడి వుంటాయి. అందుకే రచయితలూ, వారి సాహిత్యాలూ, అనేక రకాలు. అనేక స్థాయిలు.

చలం సాహిత్యంలో అయస్కాంతాకర్షణా వుంది, విద్యుత్ ఘాతమూ వుంది. అందులో దేన్ని ఎంచుకోవాలో, దేని నించి నేర్చుకోవాలో, అది మన వివేకం మీద ఆధారపడాలి. ఆ వివేకం ఎలా వస్తుంది మనకి? చలంలో వున్న మంచిని ఆధారం చేసుకునే, చలంలో వున్న చెడ్డని తిరస్కరించ గలం. చలంలో వున్న వైరు ధ్యాలే, మంచిని తీసుకుని చెడ్డని తిరస్కరించే మార్గం చూపిస్తాయి. మంచి చెడ్డల్ని ఆ రకంగా విభజించుకోలేకపోతే, వ్యక్తికీ, సంఘానికీ ఎదుగుదలే వుండదు.

చలం సాహిత్యం మీద నిమ్మగడ్డ రాసిన 'నిశిత పరిశీలన' ఎంతో మొరటు, వక్ర పరిశీలనగా వుండడమే కాదు, దగాకోరు పరిశీలనగా వుండడం వల్లనే దాన్ని పట్టించుకోకుండా వది లెయ్యడం సాధ్యం కాలేదు.

నిమ్మగడ్డ మీద ఈ విమర్శ ఏ పత్రికలోనూ సీరియల్‌గా రాలేదు. పుస్తకంగానే వచ్చింది. ఇది మొదటి సారి 1977 మార్చిలో విడి పుస్తకంగా వచ్చినప్పుడు, **రంగనాయకమ్మ, కుటుంబరావు గాంధీ** అనే పేర్లతో వచ్చింది. అందుకే ఈ వ్యాసంలో 'నేను' అని గాక, 'మేము' అని వస్తూ వుంటుంది.

ఈ పుస్తకం మొదటి సారి వచ్చిన తర్వాత ( 1977 తర్వాత ), ఇదే విషయానికి సంబంధించి, తర్వాత జరిగిన సంఘటనల్ని, ఇప్పుడు ఈ 2 వ ముద్రణలో, ఈ పుస్తకానికి చివర్లో **"మా పుస్తకం తర్వాత ఏం జరిగింది?"** అనే పేరుతో చేర్చాను.

ఈ సంపుటంలో వున్న **2** వ పుస్తకానికి సంబంధించి ప్రారంభంలో చెప్పవలసిన విషయాలు, ఆ పుస్తకం దగ్గిర వున్న 'ముందు మాట' లో వుంటాయి.

అలాగే, **3** వ పుస్తకం సంగతి కూడా, ఆ పుస్తకానికి ప్రారంభంలోనే.

**రంగనాయకమ్మ**
20-10-2007

**" చలం శ్మశాన సాహిత్యం** ( స్త్రీ, సమాజం పట్ల, చలం దృష్టి - నిశిత పరిశీలన)'' అనే పేరుతో, **నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు** అనే ఆయన రాసిన పుస్తకం ఒకటి 1976 ఏప్రియల్‌లో వచ్చింది. ( ప్రచురణ : స్టేట్ బుక్ క్లబ్, హైదరాబాద్)

## ఆ నిశిత పరిశీలనా సారాంశం అంతా ఏమిటంటే:

చలం సాహిత్యమంతా అభివృద్ధి నిరోధకమే. చలం ధనిక తత్వాన్ని సమర్థిస్తూ, శ్రమజీవుల్ని ద్వేషిస్తూ, బహిరంగంగా వాదించాడు. వర్గ దోపిడీని సమర్థించడం కోసమే శృంగారం పేర కామ సంస్కృతిని ప్రచారం చేశాడు. చలం, స్త్రీ జాతికంతకీ అపారమైన ద్రోహం చేశాడు. జాతీయోద్యమాన్నీ, తెలుగు ప్రజల్నీ, తెలుగు భాషనీ, తిట్టడమే గాక మానవ సమాజాన్నంతటినీ తిట్టిపోశాడు. చలం, తన అభివృద్ధి నిరోధక పాత్రని స్పష్టం గానే బయట పెట్టుకున్నాడు. తన కాలపు సమాజంలో చెడుని మార్చడానికై, ఎటువంటి పోరాటమూ చెయ్యలేదు. చలం పాత్రల కన్నిటికీ, కమాండ్ న్యూరాన్ అనే కేంద్ర నరం అదుపు తప్పడం వల్ల మెదడులో కలిగే నరాల బలహీనం జబ్బే. ఆ జబ్బు లక్షణాలనే చలం ఉన్నత ప్రవర్తనగా గొప్ప చేశాడు. వర్గ భేదాలూ, కుల మత భేదాలూ, ఉచ్ఛ నీచ భేదాలూ వుండి తీరాలని, ఇంత బహిరంగంగా ప్రకటించిన సాహిత్యం తెలుగులో మరొకటి లేదు. వెయ్యి మంది విశ్వనాధల సనాతన సాహిత్యం కంటే ఒక్క ఈ కుళ్ళు సంస్కృతి ( చలం కుళ్ళు సాహిత్యం) ఎన్నో రెట్లు సామాజిక వ్యతిరేక విషాన్ని కల్గి వున్నది. - ఈ రకంగా, ఇలాంటివే వందలో వేలో నగ్న సత్యాలు!

ఈ నగ్న సత్య గ్రంధానికి, **చలసాని ప్రసాద రావు** గారు, **" చలం ద్రోహం చేశాడా?"** అనే పేరుతో 'ముందు మాట' రాస్తూ, చలానికి చారిత్రక భౌతిక వాదం, గతితార్కిక భౌతిక వాదం అంటరానివిగా కనిపించాయనీ, ఈ విమర్శకుడికి మాత్రం ( నిమ్మగడ్డ వెంకటేశ్వ ర్రావుకి) సరైన, శాస్త్రీయమైన మార్క్సిస్టు దృక్పథం వున్నదనీ చెపుతూ, " ఆ అవగాహన వున్న నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు గారు ఇప్పుడీ పరిశీలన చేశారు. చలం భావాలలో, ప్రబోధాలలో గల ప్రమాదకర ధోరణులను నిర్దాక్షిణ్యంగా ఖండించారు. సాహిత్య రంగంలో కొరతగా వున్న ఒక ముఖ్య బాధ్యతను నిమ్మగడ్డ వారు ఈ నాడు నిర్వర్తించారు'' అని నిమ్మగడ్డని అభినందిస్తూ సర్టిఫికెట్టు ఇచ్చారు.

నిమ్మగడ్డ వారి నిశిత పరిశీలన మీద గానీ, నిమ్మగడ్డ వారికి చలసాని వారు ఇచ్చిన సర్టిఫికెట్టు మీద గానీ, మా కెంత మాత్రం సదభిప్రాయం లేదు. ఎందు కంటే, ఈ విమర్శకుడు చేసిన పరిశీలన అంతా శుద్ధ తప్పుడు, దగాకోరు పరిశీలనే గనక.

మార్క్సిజం మీదా, చలం సాహిత్యంలో అభివృద్ధికరమైన అంశాల మీదా, మాకు వున్న ప్రేమతో, కృతజ్ఞతతో, ఈ గురు శిష్యుల ( నిమ్మగడ్డ - చలసానిల) బండారం బయట పెట్టడం మా ధర్మంగా ఎంచి, ఈ నిశిత పరిశీలనని పరిశీలించే రొచ్చులో దిగడానికి సిద్ధపడుతున్నాం. ఎంతో ముఖ్యమైన విషయాలు మాత్రమే చర్చించి ఈ వ్యాసాన్ని వీలైనంత క్లుప్తం చెయ్యాలనే మా అభిప్రాయం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1020**

* * *

**Read other books of Ranganayakamma @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=181**